క్లుప్తంగా

వివాదాస్పద స్థలం పరిశీలన



ఇరువర్గాలతో మాట్లాడుతున్న డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ శివరామ్

రాజానగరం: మండలంలోని చక్రద్వారబంధం లో వివాదాస్పదంగా మారిన స్థలాన్ని శని వారం అధికారులు పరిశీలించారు. ఉభయ వర్గాలతోనూ మాట్లాడి, ఆ భూమికి సంబం ధించిన డాక్యుమెంట్లను పరిశీలించారు. వివ రాలలోకి వెళితే.. చక్రద్వారబంధంలో కొమ్మా రెడ్డి నరసింహం పేరుతో 5.58 ఎకరాల భూమి ఉంది. అదే గ్రామానికి చెందిన పేపకాయల పోతురాజు గత కొన్ని సంవత్సరాలుగా ఆ భూమిని కౌలుకు చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆ భూమి అసలు యజమాని నరసింహం వార సులు అందుబాటులో లేకపోవడంతో ఆ భూమిపై రాజకీయ గెద్దల దృష్టి పడింది. ఇం కేముంది నకిలీ దస్తావేజులను సృష్టించి, ఆ భూమిని విక్రయించే ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం కొందరు వ్యక్తులు వచ్చి, ఆ భూమిలో ఉన్న చెట్లను మెషీన్ సాయంతో నరికిస్తుండగా గ్రామస్తులు వెళ్లి అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆ పనుల తాత్కాలికంగా నిలి పివేశారు. ఈ నేపథ్యంలో స్థల పరిశీలనకు వచ్చిన డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ జనరల్ బి.శివ రామ్.. ఇరువర్గాలను సంప్రదించారు. దీనిపై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అంద జేస్తామన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సత్కారం



అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయురాలు ఝాన్సీ

సీతానగరం: సావిత్రీబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విజయవాడలో భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెదుళ్ల పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో జీవశాస్త్ర ఉపా ధ్యాయురాలు కొల్లాబత్తుల ఝాన్సీ అవార్డు అందుకున్నారు. ఈ విషయాన్ని స్పందన ఇదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు కన్నూరి సతీష్ బాబు శనివారం తెలిపారు. ఝాన్సీతో పాటు రాజమహేంద్రవరం నాగరాజు మున్సిపల్ స్కూల్ ఉపాధ్యాయు రాలు మోటూరి మంగారాణికి సినీనటులు రేణు దేశాయ్, బ్రహ్మానందం చేతుల మీదుగా అవార్డులు అందించారన్నారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం



బిక్కవోలులో గోదాదేవి కల్యాణం చేస్తున్న అర్చకులు

బిక్కవోలు: మండలంలోని బిక్కవోలు గ్రామం లో లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం వద్ద గోదాదేవి కల్యాణాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు బిక్కవోలు రాఘవ హర్షవర్ధన్, బిక్కవోలు రాఘవరాంలు కల్యాణం చేశారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్న సమారధన నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

నరసింహావతారంలో భజే నారాయణస్వామి



నరసింహావతారంలోని భజే నారాయణ స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

రంగంపేట: మండలంలోని వడిశలేరు గ్రామం లో వేంచేసి యున్న భజే నారాయణస్వామి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలను పురస్క రించుకొని దశావతారాల్లో భాగంగా శనివారం స్వామివారిని నరసింహావతారంలో అలంక రించారు. ఆలయ అర్చకుడు చిలకమర్రి మురళీ కృష్ణమాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై భజే నారాయణ స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం వామనావతారంలో స్వామివారు దర్శనమిస్తారని ఆలయ కార్యనిర్వాహక కార్య దర్శి పి. ప్రియాంక తెలిపారు. పూజా కార్య క్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

దాటాలంటే దడే..

- ప్రమాదకరంగా టీపీ స్కీమ్ కల్వర్టులు
- శిథిలావస్థకు చేరిన వైనం
- ఐదింటిని అభివృద్ధి చేసిన గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం
- మిగిలిన 34 పునర్నిర్మించాలని రైతుల వినతి



సీతానగరం వెలమపేట వద్ద తొర్రిగెడ్డ కాలువపై శిథిలావస్థకు చేరుకున్న కల్వర్టు

సీతానగరం: తొర్రిగెడ్డ పంపింగ్ స్కీమ్ కాలువలపై ఉన్న కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రమాదకరంగా మారిన వీటిపై రాకపోకలకు రైతులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో వీటిలోని ఐదు కల్వర్టులను అభివృద్ధి చేశారు. మిగిలిన 34 ప్రస్తుతం ప్రమాదకరంగా మారాయి.

39 కల్వర్టుల ఏర్పాటు

తొర్రిగెడ్డ పంపింగ్ (టీపీ) స్కీమ్ ఏర్పాటు సమ యంలో కుడి, ఎడమ కాలువలపై 39 కల్వర్టులను ఏర్పాటు చేశారు. కొంత కాలానికి అవి శిథిలావ స్థకు చేరాయి. వాటికి ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడంతో వాహనాల రాకపోకల సమయంలో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిపై నిత్యం ట్రాక్టర్లపై కూలీలను తరలించడం, ఎరువులు, పం డిన పంటలను తీసుకురావడం చేస్తుంటారు. ఇలా అధిక బరువుతో కూడిన వాహనాలు రోజూ రాకపోకలు సాగిస్తాయి.

ప్రమాదకరం

శిథిలావస్థకు చేరిన కల్వర్టులపై నుంచి ప్రయాణం చేయడం చాలా ప్రమాదకరంగా మారింది. పంట ఉత్పత్తులను ఇళ్లకు తెచ్చుకోవడానికి, పలు అవస రాల కోసం వీటిపై నిత్యం రాకపోకలు సాగించాలి. వాటిని దాటేటప్పుడు గుండెలు చేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాలి. శిథిలమైన కల్వర్టులు ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెల కొంది. అలాగే రక్షణ గోడలు లేకపోవడంతో కల్వ ర్టుపై నుంచి కాలువలో వాహనాలు పడి, పలువురు గాయాలపాలైన ఘటనలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఇలా ప్రమాదాలకు గురవుతున్నారు.

వైఎస్సార్ సీపీ హయాంలో..

టీపీ స్కీమ్‌కు సంబంధించిన 39 కల్వర్టులలో దాదాపు అన్నీ శిథిలావస్థకు చేరాయి. 2014లో అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోలేదు. మరమ్మ తులు కూడా నిర్వహించకపోవడంతో మరింత అధ్వానంగా మారాయి. ఆ తర్వాత 2019లో అధికారంలోకి జగన్ ప్రభుత్వం శిథిల కల్వ ర్టుల పునరుద్ధరణకు నడుంబిగించింది. అప్పటి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషితో నల్గొండ శివారున కల్వర్టును పునర్నిర్మించారు. రామచంద్రపురం వద్ద కుడి, ఎడమ కాలువపై రెండు రెగ్యులేటర్లు, సీతానగరంలో మరొకటి కట్టారు. రామచంద్రపురం వద్ద టీపీ కాలువపై రెండు, వంగలపూడి, చీపురుపల్లి వద్ద ఒకొక్క కల్వర్టులను నెలకొల్పారు. తొర్రిగడ్డ పంపింగ్ స్కీమ్ కాలువపై శిథిలావస్థకు చేరుకున్న 34 కల్వర్టుల పునర్నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

డబుల్ లైన్ బ్రిడ్జి కట్టారు



వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషితో నల్గొం డ శివారున శిథిలమైన కల్వర్టును తొలగించి, డబుల్ లైన్ బ్రిడ్జి కట్టారు. దీంతో ప్రయాణానికి చాలా సౌకర్యంగా ఉం ది. శిథిలమైన కల్వర్టుపై నుంచి ప్రయాణం చేయాలం టేనే గతంలో చాలా భయపడేవాళ్లం. ఇప్పుడు ఎంతో ఆనందంగా ప్రయాణిస్తున్నాం.

– కుంచె అచ్యుత రామారావు, ఇనుగంటివారిపేట

పునర్నిర్మించాలి



తొర్రిగడ్డ పంపింగ్ స్కీమ్ కాలువలపై ఉన్న కల్వర్టులను కూటమి ప్రభుత్వం పునర్నిర్మిం చాలి. ఇవి శిథిలం కావడంతో వాటిపై రాకపోకలకు భయపడు తున్నాం. ఇరువైపులా రక్షణ గోడలు లేక ప్రమాదకరం గా మారాయి. ఏ సమయంలో ఏమి జరుగుతుం దోనని ఆవేదన చెందుతున్నాం. కల్వర్టుల పునర్నిర్మా ణానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

– ముదునూరి రామకృష్ణంరాజు, చినకొండేపూడి

వీరుళ్లమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ



అనపర్తిలో వీరుళ్లమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరిస్తున్న సత్తి త్రినాథ్‌రెడ్డి తదితరులు

పెదపూడి: అనపర్తి గ్రామదేవత వీరుళ్లమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ) సభ్యులు సత్తి త్రినాథ్‌రెడ్డి ఆవిష్కరించారు.అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధి మేడపాటి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ 13వ తేదీ సోమవారం అమ్మవారిని స్వర్ణ రజిత పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహిస్తామన్నారు.

14వ తేదీ రాత్రి జాతర, 15,16,17 తేదీల్లో తీర్థ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రద్దీ దృ ష్ట్యా దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రాజమహేంద్రవరం రెడ్డిబాబు షోరూమ్ అధినేత, యువ వ్యాపారవేత్త ద్వారంపూడి సూరా రెడ్డి, మేడపాటి శంకర్‌రెడ్డి, సత్తి రామారెడ్డి, గంధం వెంకటరమణ, మల్లిడి ప్రతాపరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



సీతానగరం జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బలరామకృష్ణ

మధురపూడి: కోరుకొండలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథ కాన్ని శనివారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందించ డమే లక్ష్యమన్నారు. రుడా చైర్మన్ బి.వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ మత్తు పదార్థాలు వద్దు.. మం చి చదువులే ముద్దు అన్నారు. కార్యక్రమంలో కోరు కొండ సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ, ఉప సర్పంచ్ నేతుల చిన్ని, ఎంపీడీఓ బత్తిన అశోక్‌కుమార్, కంటే నాగకేశవరావు, అడ్డాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: సీతానగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథ కాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

శిక్షణకు హాజరు కాకపోతే అడిగేదెవరు!

బిక్కవోలు: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం గా పేరెంట్స్ కమిటీలను ఏర్పాటు చేశారు. అయితే వీటిలో కూటమి నాయకులు పలుకుబడితో తమ అనుచరులను నియమించారు. ప్రభుత్వం వారికి విధులు, బాధ్యతలు తెలియజేయడానికి వేలాది రూపాయాలు ఖర్చు చేసి శిక్షణ ఇస్తోంది. మండల పరిధిలో వీరికి శిక్షణ ఏర్పాటు చేశారు. అయితే అక్కడికి అంతా హాజరు కావడానికి ఇబ్బందిని గ్రహించి పాఠశాలల్లోనే హెచ్‌ఎంలు కమిటీకి శిక్షణ ఇవ్వాలని మూడు రోజుల సమయం ఇచ్చారు. కమిటీ సభ్యులకు ముందుగా తెలియపరిచి శిక్షణ ఇవ్వాలని సూచించారు. శనివారం పందలపాక, బలభద్రపురం గ్రామాల్లో శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. అయితే ఈ సమావేశాలకు సభ్యులు హాజరు కాకపోవడం చర్చనీయాంశమైంది. అధి కార అహంతో తాము సమావేశాలకు హాజరు కాక పోయినా అడిగేవారు ఎవరనే తరహాలో కొందరు కమిటీ సభ్యులు ప్రవర్తిస్తున్నారని విద్యార్థుల తల్లి దండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా బాధ్యత గల తల్లిదండ్రులు కమిటీ సభ్యులను నియమిస్తే ఇలాంటి సమస్యలు రావని గ్రామస్తులు అంటున్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

రంగంపేట: జీవితంలో స్థిరత్వాన్ని ఏర్పరచుకోవడా నికి కళాశాల విద్య, ఉత్తమ ఫలితాలే ప్రామాణికం గా నిలుస్తామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.హేమ అధ్యక్షతన జరిగిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ జిల్లాలో రంగంపేట కళాశాలను ఇంటర్ ఫలితాల్లో ప్రథమస్థానంలో నిలపడానికి అధ్యాప కులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ హేమ మాట్లాడుతూ కళాశాలలో ఉత్తీ ర్ణతా శాతం పెంచడానికి, విద్యార్థుల హాజరు నిలక డగా ఉండడానికి ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రారంభించి విద్యార్థులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు, ఉప సర్పంచ్ బలిరెడ్డి దుర్గారావు, మండల విద్యాశాఖ అధికారులు కె. శ్రీనివాసరావు, పి.మధుసూదనరావు, హైస్కూల్ హెచ్‌ఎం వి.పార్థసారథి, కళాశాల అధ్యాపకులు కృ ష్ణమూర్తి, ప్రసన్న పాల్గొన్నారు.

అలరించిన మాండలిన్ వాద్య సమ్మేళనం



అనపర్తిలో త్యాగరాజ ఉత్సవాల్లో భాగంగా మాండలిన్ వాద్య కచేరీ చేస్తున్న విద్వాన్ యూపీ రాజు, విదుషి నాగమణి తదితరులు

పెదపూడి: అనపర్తి శారదా సంగీత కళాసమితి వారి 26వ త్యాగరాజ ఆరాధనోత్సవాలలో భాగంగా రెండో రోజు అనపర్తికి చెందిన చిరంజీవి కౌశిత ఆరాధ్య, తేజస్విని స్వాగత నృత్యంతో ప్రారంభమై ఆహూతు లను అలరించింది. తదనంతరం చెన్నైకు చెందిన విద్వాన్ యూపీ రాజు, విదుషి యూ.నాగమణి మాం డలిన్ వాద్య కచేరీ జరిగింది. విద్వాన్ పారుపల్లి ఫల్గుణ్ మృదంగంపై, విద్యాన్ హరిబాబు ఘటంపై వాయిద్య సహకారం అందించారు. కచేరి ఆద్యంతం సంగీత ప్రియులకు వీనుల విందు చేసింది. కార్య క్రమానికి మేడపాటి చెల్లారెడ్డి, తేతలి త్రినాథ్‌రెడ్డిలు అధ్యక్షత వహించగా తాడి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సమితి అధ్య క్షుడు తమలంపూడి చిన్న ఆదిరెడ్డి, ఉపాధ్యక్షుడు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, సమితి సభ్యులు కర్రి వెంకటరెడ్డి, కర్రి వెంకటరామకృష్ణారెడ్డి, పాలి ఆంజనేయులు, కొవ్వూరి వెంకటరెడ్డి, ఎల్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్



జాతీయ రహదారిపై రాజానగరం వద్ద ఏర్పడిన ట్రాఫిక్ జామ్



పాత జాతీయ రహదారి మీదుగా వెళుతున్న వాహనాలు

రాజానగరం: జాతీయ రహదారిపై శనివారం సాయం త్రం గంటల తరబడి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహ నచోదకులు ముందుకు వెళ్లేందుకు నానా అవస్థలు పడ్డారు. వేమగిరి సమీపంలో జాతీయ రహదారిని ఆనుకుని గేమ్ చేంజర్ సినిమా ప్రీ ఈవెంట్ నిర్వహిం చడమే దీనికి కారణం. ఈవెంట్ జరుగుతున్న ప్రదేశా నికి దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోని రాజానగరం వరకూ వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసులు కొన్ని వాహనాలను గ్రామంలోని పూర్వపు జాతీయ రహదారి మీదుగా మళ్లించారు.

అంధుల జీవితాల్లో వెలుగులు



రంగంపేట భవిత కేంద్రంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాసరావు

రంగంపేట: బ్రెయిలీ లిపితో అంధుల జీవితాల్లో వెలుగులు నిండాయని మండల విద్యాశాఖాధికారి కె. శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక రాజగోపాలపురంలోని భవిత కేంద్రంలో అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ అంధులు బ్రెయిలీ లిపిని ఉపయోగించి ఆత్మ విశ్వాసంతో ముంద డుగు వేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సూర్యకృష్ణ, సత్యనారా యణ, ఐఈఆర్టీలు ప్రసాద్, అంజలి పాల్గొన్నారు.

రాజానగరం మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎంపీడీఓ	ఎస్‌జే ఝాన్సీ	96520 77166
తహసీల్దార్	ఎస్.లక్ష్మీలావణ్య	98499 03900
డిప్యూటీ తహసీల్దార్	ఎ.కుమారి	99491 00395
మండల సర్వేయర్	ఇ.అనిత	81794 14568
మండల సివిల్ సప్లయిస్ డీటీ	గొలుగూరి బాపిరాజు	91823 02929
మండల రీసర్వే డీటీ	బి.క్రాంతి	7382 286190
మండల వ్యవసాయాధికారి	ఎస్‌కే ఇమామి ఖాసిం	83310 56550
మండల ఇంజినీర్	సంపత్ కుమార్	98661 35609
విద్యుత్ శాఖ ఇంజినీర్, రాజానగరం	సుధాకర్	94408 12623
విద్యుత్ శాఖ ఇంజినీర్, సంపత్ నగరం	సత్యప్రసాద్	94408 12627
మండల విద్యాశాఖాధికారి- 1	రామన్నదొర	94409 13928
మండల విద్యాశాఖాధికారి- 2	జ్యోతిప్రసాద్	94401 71896
ఐసీడీఎస్ ప్రాజెక్టు, సీడీపీఓ	టి.నాగమణి	94408 14693
ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) ఏపీఎం	సునీత	79933 25065
గృహ నిర్మాణ శాఖ డీఈ	ఆర్‌వీ బాబు	70939 30566
గృహనిర్మాణ శాఖ ఏఈ	ఏవి రామారావు	70939 30478
సబ్ రిజిస్ట్రార్, రాజానగరం	వెంకటేశ్వరరావు	70939 21434
పోలీసు శాఖ		
రాజానగరం సీఐ	ఎస్‌పీ వీరయ్య గౌడ్	94407 96585
రాజానగరం ఎస్సై- 1	మనోహర్	94932 06031
ఎస్సై- 2	నాగేశ్వర్	94904 91132
బొమ్మూరు సీఐ	కాశీ విశ్వనాథ్	94407 96533

బిక్కవోలు మండలంలోని అధికారులు వివరాలు

పేరు	హోదా	ఫోన్ నంబర్
వి. శ్రీనువాస్	ఎంపీడీవో	9848496088
ఎస్.జాన్ మిల్టన్	పంచాయతీ విస్తరణాధికారి	9110394865
–	తహసీల్దార్	9849903913
బీబీఎస్‌వీవీ కృష్ణ	డిప్యూటీ తహసీల్దార్	9866484845
యువై రత్నం	అసిస్టెంట్ ఇంజినీర్, పంచాయతీరాజ్	7036977405
ఎస్ సామ్యూల్ జాన్	వ్యవసాయ శాఖ ఏవో	8331056572
సీహెచ్‌వీవీ సత్యనారాయణ	మండల విద్యాశాఖ-1	9394222224
కె.పూర్ణచంద్రరావు	మండల విద్యాశాఖ -2	7981174295
కె.సాయి కుమార్	ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్	9111199576
రాంబాబు	ఏఈ, రోడ్డు భవనాల శాఖ	6301327292
ఏ.సరోజి	ఏఈఈ, నీటి పారుదల శాఖ, బిక్కవోలు	9885133949
కె.బుజ్జిదొర	ఏఈ, విద్యుత్ శాఖ	9440812650
వి.వనమయ్య	ఏఈ, హౌసింగ్	7093930486
వి.రవిచంద్ర కుమార్	ఎస్సై	9440904851
డాక్టర్ ప్రణీత్	వెటర్నరీ వైద్యులు, బిక్కవోలు	9494240289
డాక్టర్ దుర్గాదేవి	పీహెచ్‌సీ వైద్యులు, బిక్కవోలు	8008540157
డాక్టర్ విజయలక్ష్మి	పీహెచ్‌సీ వైద్యులు, కొంకుదురు	6303221241
అగస్టీన్	ఏపీవో ఉపాధిహామీ	7093998252
టి.సుప్రియ	ఏపీఎం వెలుగు	7993325064
శాంతి	ఐసీడీఎస్ సూపర్‌వైజర్, బిక్కవోలు	9177060757
కృష్ణవేణి	ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఊలపల్లి సెక్టార్	6305213882
జెర్సీ ఫోరెన్స్	ఐసీడీఎస్ సీడీపీవో, రంగంపేట ప్రాజెక్టు	9491051561
ఎస్.ప్రభు కృష్ణ,	ఏఎస్‌ఓ	9493789131

శంఖారావానికి వెళ్లే వాహనాలకు టోల్ ఫ్రీ

రాజానగరం: విజయవాడలో ఆదివారం నిర్వహిం చే హైందవ శంఖారావానికి బస్సులు, కార్లలో వెళ్లే వారికి టోల్ గేట్ ట్యాక్స్ నుంచి మినహాయింపు ఉందని స్థానిక ఆర్గనైజర్లు కడియం శ్రీనివాస్, గ్రం ధి గణేష్ గుప్తా తెలిపారు. ఈ మేరకు శనివారం విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రిత్వ శాఖ, జాతీయ రహదారి విభాగం, విజయవాడ ప్రాం తీయ కార్యాలయం నుంచి ఇందుకు సంబంధిం చిన ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. ఈ ఆదేశాల నకలును ఆయా టోల్ గేట్ వద్ద చూపిస్తే చాల న్నారు. దివాన్ చెరువు, పరిసర ప్రాంతాల నుంచి సుమారు 300 మంది 20 కార్లు, మూడు బస్సు లలో పయనమవుతున్నారన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెదపూడి: అనపర్తి మండలం రామవరం గ్రామం లో శనివారం గొల్లల మామిడాడ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్ర మంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తాడి వెం కటరెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయదుర్గ ఈశ్వర్, ఉపాధ్యక్షులు పి.లచ్చబాబు, సత్తి రవి, కార్యదర్శి నాగిరెడ్డి, కోశాధికారి గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం



ఊలపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ కృష్ణ

బిక్కవోలు: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని తహ సీల్దార్ బివివి సత్యకృష్ణ అన్నారు. శనివారం మండ లంలోని ఊలపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 11 దరఖాస్తులు అధికారులకు అందాయి. కార్యక్రమంలో వైస్ ఎం పీపీ పెంకె వెంకయ్యమ్మ, ఎంపీటీసీ సభ్యుడు బం డారు శివ, మాజీ పీహెచ్‌సీ చైర్మన్ తొండాపు సురేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అచ్చియ్య చౌదరి తది తరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుకు 26 అర్జీలు

సీతానగరం: మండలంలోని కూనవరంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 26 అర్జీలను అధికా రులు అందుకున్నారు. తహసీల్దార్ ఎ.శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ల కోసం ఆరు, భూములను సర్వే చేయాలని 20 అర్జీలను రైతులు అందించారు. ఫ్యామిలీ సర్టిఫికెట్లు కోసం మరో రెండు వచ్చాయి. తహసీల్దార్ శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 7న ముగ్గళ్లలో సదస్సు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం లో ఆర్ఐ ఎస్.రవీంద్ర, సర్వేయర్ గౌతమ్, వీఆర్వో చిన్నా తదితరులు పాల్గొన్నారు.

సంపర వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వర స్వామి

పెదపూడి: సంపర గ్రామంలో వేంచేసి యున్న శ్రీదేవీ భూదేవీ సమేత వేంకటేశ్వర స్వామికి ధనుర్మాసం శనివారం సందర్భంగా పంచామృ తాభిషేకం, పూజలు చేశారు. అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. అనంతరం తిరుప్పాయి పాశురం పఠనం జరిగింది. భక్తులు విష్ణు సహస్రనామ పారా యణ చేశారు.